తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
18.12.2024 | పేజీలు : 08
Follow :

# అర్హులకే ప్రభుత్వ పథకాలు

## రెండు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక సర్వే పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,జనవరి 17(జనంసాక్షి) : ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితా ఎంపికకు చేపట్టిన సర్వే పనులు రెండు రోజులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లిలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ సర్వే పెద్దపల్లి పట్టణంలో 2 రోజులలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వార్డు సమావేశాలు నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ స్వప్న, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

**42 పడకల ఆసుపత్రిని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలి**

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని, వీటి పనులను జనవరి చివరి వారం లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం మొదలగు వాటిపై ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ

మిగతా 2లో..



# మాలలపై విషం కక్కుతున్న సూడో మేధావులు

### హైదరాబాద్‌లో బలప్రదర్శన

### జాతీయ అధ్యక్షులు పసుల రాంమూర్తి..

**గోదావరిఖని, జనంసాక్షి :** త్వరలో హైదరాబాద్‌లో రెండు వేల గొంతుకలు..రెండు లక్షల గుతుపలతో వర్గీకరణకు అనుకూల నాయకుల భరతం పడుతామని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి హెచ్చరించారు. మాలలను తక్కువ చేసి మాట్లాడే మాదిగ నాయకుల్లారా ఖాభార్ధార్.. మేం తలుచుకుంటే మాటకు మాట.. దెబ్బకు దెబ్బ కొట్టగలం.. కానీ, దేశానికి దిశా దశను నిర్దేశించే ఒక రాజ్యాంగం ఉందన్నారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజ్యాంగం ప్రకారం మాత్రమే దేశంలో జీవించాలని, మేము ఆ రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నామన్నారు.చదువు రాని దద్దమ్మలు అందరు మాట్లాడే వాళ్ళు అయ్యారని మండిపడ్డారు.

మిగతా 2లో..

# పారిశుద్ధ్య నిర్వహణ పనులు తనిఖీ..

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ..



వార్త 2లో



# పంట పొలాలకే రైతు భరోసా

### అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై సర్వే

### ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి

ముస్తాబాద్(జనంసాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మాత్తుగ తనిఖీ చేశారు ప్రభుత్వ కార్యాలయం పనితీరు బాగుందని అన్నారు. ప్రభుత్వ సబ్సిడీ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ఎంపికకు ఇంటింటా సర్వే చేస్తున్నట్లు సిరిసిల్ల ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు మండలంలోని 22 గ్రామాల్లో ఐదు బృందాలు సర్వే చేస్తున్నాయని ఆయన తెలిపారు పంట పొలాలకు మాత్రమే రైతు భరోసా ఇవ్వనున్నట్లు ఈనెల 21 నుండి ఇంటింటా సర్వే చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తే తున్న రైతు భరోసా రేషన్ కార్డు ఇందిర మైండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉందా 20 రోజులు ఉపాధి హామీ పనిచేసిన వారిని ఎంపిక చేసే ప్రక్రియ జరుగుతుందన్నారు ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన వారికి అందే విధంగా అధికారులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని ప్రజలు పూర్తిగా సహకరించాలని

మిగతా 2లో..


# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

- రక్త దానం, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంబరాలు
- జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా



కరీంనగర్(జనంసాక్షి): పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మల్లన్న టీం అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. టీం జిల్లా అధ్యక్షుల అధ్వర్యంలో టీం సభ్యులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఓ అనాదశ్రమంలో కేక్ కట్ చేసి, పిల్లలకు ఫుడ్ డొనేట్ చేయడం జరిగింది. స్థానిక ప్రభుత్వ మాతాశిశు హాస్పిటల్ లో పేషెంట్లకు ఫుడ్ డొనేషన్ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ నిలువలు తక్కువగా ఉన్నాయని తెలియడంతో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎండి అఖిల్ పాషా తో పాటు టీం సభ్యులంతా రక్తదానం చేశారు. అఖిల్ పాషా మాట్లాడుతూ, అణగారిన పేదప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రశ్నే ఆయుధంగా గొంతెత్తిన ధైర్యశాలి తీన్మార్ మల్లన్న అని, కొనియాడారు. సామాన్యుల పక్షాన నిలిచి అంచలంచెలుగా ఎదుగుతూ, ప్రజల మన్ననలను పొంది పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయం సాధించాడని తెలిపారు.తీన్మార్ మల్లన్న గారి పుట్టిరోజు తమకు పండగలా అనిపిస్తుందని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు భూతం నాగరాజు, భుత్కూరి మధు, కిషోర్, ఓర్సు రాజు, కరీంనగర్ రూరల్ అధ్యక్షుడు బూతం నాగరాజ్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు ఓ.కిషోర్, కొడిమ్యల మండల అధ్యక్షుడు మధు, సమ్మయ్య, చెందు, గణేష్, మోహన్, మురళీ, కార్తీక్, కాళి, శంకర్ లు పాల్గొన్నారు.





# హెల్మెట్ తప్పక ధరించాలి

### ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్..

గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు హెల్మెట్ లేకుండా బైక్ నడుపితే ఫైన్ వేసే వారు..కానీ,శుక్రవారం ఉదయం నుంచి నో హెల్మెట్ నో ఎంట్రీ అంటూ గోదావరిఖని పట్టణం నుంచి రాజీవ్ రహదారి మీదకు వచ్చేవారు.హెల్మెట్ ధరించకుంటే వారికి ఫైన్ వేయకుండా ఇంటికి వెళ్లి హెల్మెట్ పెట్టుకొని రమ్మని తిప్పి పంపిస్తున్నారు. దీనితో వాహనదారులు షాక్‌కు గురై చేసేది ఏమీ లేక ఇంటికి వెళ్లి హెల్మెట్ ధరించి వస్తున్నారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బయటి రావాలని ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ సూచించారు.లేదంటే రాజీవ్ రహదారిపై ప్రయాణం చేయలేరని ట్రాఫిక్ ఎస్ పేర్కొన్నారు. మున్సిపల్ టి-జంక్షన్‌లో మిమ్మల్ని ట్రాఫిక్ పోలీస్ అడ్డుకొని తిప్పిపంపిస్తారని అన్నారు.




# ఉచిత కంటి పరీక్షలు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం వేంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీకాలని, రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి రేకూర్తి హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుసం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ భవనానికి మరమ్మతులు



**కథలాపూర్ (జనంసాక్షి):**కథలాపూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు మొరం పోయించి కార్యాలయం వద్ద చదును చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేయడానికి ముందుంటామని, రానున్న కాలంలో మార్కెట్ కార్యాలయం ఆవరణ చుట్టూ చదును చేపిస్తామని, మార్కెట్ ను అభివృద్ధి దిశలో ముందు ఉంచుదామని తెలిపారు. వీరి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరి ప్రసాద్, మండల అధ్యక్షులు నాగరాజ్ తదితరులు ఉన్నారు

## రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు



**పెద్దపల్లి (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 1వ తారీఖు నుండి 31 వ తారీకు వరకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నామని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ తెలిపారు. తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం కూడా పెద్దపల్లి బస్టాండ్ వద్ద డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా రామగుండం ట్రాఫిక్ ఏ. సి. పి జి.నరసింహులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు. పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ డ్రైవర్ లు, వ్యాన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పనులు తనిఖీ..

గోదావరిఖని, జనంసాక్షి :పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ , రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ శుక్రవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ,ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.విట్టల్‌నగర్‌లో ప్రమాదకరంగా పగుళ్లుచూపిన వంతెన పరిశీలించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి,మంథని(జనంసాక్షి) :** పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో, అడిషనల్ కలెక్టరు (స్థానిక సంస్థలు) జల్ద అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డిఓ, టిపియూఎస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య చేతుల మీదుగా శుక్రవారం తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండరు 2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ.. ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలి, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయంచేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేస్తూ అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. మొదట శ్రీమతి అరుణశ్రీ ని కలిసిన సంఘ సభ్యులు కులదైవం మార్కండేయ ప్రతిమను జ్ఞాపికగా అందించి సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి




మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, నమస్కరించి టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేసారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, సలహాదారులు డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందారపు నరేష్ లతో పాటు ప్రాథమిక సభ్యులు ఎనగందుల రాజప్రసాద్, చింతకింది రమేష్, శ్రీమతి స్వరూప రాణి, పల్లెర్ల కుమారస్వామి, ఆడెపు శ్రీనివాస్, ఒడ్నాల రజిత, బొమ్మ మమత తదీతరులు పాల్గొన్నారు.

# ఎరుకల హక్కుల సాధనకు ఐక్యతతో ముందుకు సాగాలి

పెద్దపల్లి,జనవరి 17(జనంసాక్షి) : ఏకలవ్య ఉద్యమ స్ఫూర్తి, నాంచారమ్మ ఆశీస్సులతో ఎరుకల హక్కుల కోసం ఐక్యతతో హక్కుల సాధన కు ఎరుకలు ముందుకు రావాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవల్లి తిరుపతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నివసిస్తున్న ఎరుకల ప్రజలు దాదాపు 90 శాతం పందులపై జీవనోపాధి చేసుకుంటూ జీవిస్తున్నారని,బ్యాంకుల తో సంబంధం లేకుండా 10 లక్షల రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలలో ఎరుకల ప్రజలకు చెందిన పందులు చంపివేయబడ్డ కుటుంబాలను అదుకొని వారికి అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏకలవ్య ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసినట్లయితే ఎరుకల విద్యార్థి-విద్యార్థులకు ఉన్నత విద్యకు ఉపయోగపడుతుందన్నారు. ప్రత్యేకంగా ఏకలవ్య సంస్కృతి తెలిసే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి ఎరుకల మహిళా సంఘాలకు పది లక్షలు వడ్డీ లేని ఋణం, మున్సిపల్ కేంద్రంలో నిర్మించి ఉన్న షెటర్లలో పంది మాంసం



అమ్ముకోవడం కోసం షెటర్లు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం కోసం స్థలం కేటాయించాలన్నారు. ఎరుకల ప్రజా సమితి బలోపేతంలో భాగంగా త్వరలో పెద్ద ఎత్తున జిల్లా సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలో కళాశాలలో దాదాపు 100 మంది ఎరుకల విద్యార్థి-విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎరుకల మహిళలు స్వయంకృషిగా ఎదగాలంటే కుట్టు శిక్షణ కేంద్రాలు బ్యాంగిల్ షాపు సారీ సెంటర్ల కోసం 100% సబ్సిడీతో ఎరుకల మహిళలకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానపాటి శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవేల్లి తిరుపతి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అలెపు సది పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, అల్లెపు ఆంజనేయులు కుర్ర ఆకాష్ సార్ల రాజయ్య పెద్దపెల్లి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా రాంకుమార్



పెద్దపల్లి(జనంసాక్షి) : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా మన్నె రాంకు మార్ నియమితులయ్యారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ నియామక ఉత్తర్వులు అందించారు. రాంకుమార్ మాట్లాడుతూ పేద, బలహీన, అగ్రవర్ణ కుల పేదలకు నిస్వార్ధ సేవలందిస్తానన్నారు. మానవహక్కుల ఉల్లం ఘణ లేని సమాజం కోసం కృషి చేస్తానని ప్రకటిం చారు. అన్యాయం చేసేవారెవరైనా సరే వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ నందం నర్సింహులు, అడిషనల్ జనరల్ సెక్రటరీ మాదాసు చారేంద్ర, జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చల్మెడ వ్యాఖ్యలను ఖండించిన ఆర్ఎంపి డాక్టర్లు

వేములవాడ(జనంసాక్షి):చల్మెడ వ్యాఖ్యలను ఖండినీచిన ఆర్ఎంపి , పి.ఎం.పి డాక్టర్లు వేముల వాడలో సమావేశం నిర్వహించారు. ఆర్ఎంపీ క్లినికుల పైన రైడింగ్ చేసిన అధికారులు తీరుపై శుక్రవారం రోజు చల్మెడ లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ దీన్ని వక్రీకరిస్తూ ఆర్ఎంపీల పైన కావాలని ఆది శ్రీనివాస్ రైడింగ్ చేపిస్తున్నాడని తప్పుగా మాట్లాడడం జరిగిందన్నారు. దీన్ని తీవ్రంగా వేములవాడ ఆర్ఎంపీలు అందరం దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఆయన అవగాహ లేకుండా మాట్లాడుతున్నారన్నారు. ఆర్ఎంపి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే మాకు చేదోడు వాదోడిగా ఉంటుంది అని తెలియజేస్తున్నాము అని వారన్నారు. ఈ బెజ్జంకి రవీందర్, ఇల్లనీదుల వెంకన్న, సోయినేని కరుణాకర్. వాసాల రాజేందర్. బాలయ్య, నరేందర్ శంకర్ నరసయ్య, దాసు, వెంకన్న. సుధాకర్ అంజయ్య సుమారు 50 మంది ఆర్ఎంపి పిఎంపి లు పాల్గొన్నారు.



**చిరంజీవి కుటుంబ సభ్యులను పరామర్శించిన.. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**

గోదావరిఖని, జనంసాక్షి :ఇటీవల గుండెపోటు మృతి చెందిన పాత్రికేయుడు చిరంజీవి కుటుంబాన్ని శుక్రవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరమర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు.బిఆర్ఎస్ నాయకులు గంధం నందు తదితరులున్నారు.

## అర్హులకే ప్రభుత్వ పథకాలు

ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశం లోనూ ఎక్కడ రాజీ పడవద్దు అని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డా. శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### పంట పొలాలకే రైతు భరోసా

కోరారు పోతుగల్ ముస్తాబాద్ మద్దికుంట గ్రామాలలో సర్వే పనితీరును పరిశీలించారు మండల ప్రత్యేక అధికారి లత మండల అభివృద్ధి అధికారి బీరయ్య, భూమేష్, ఆర్ ఐ, వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## భారతదేశం మొత్తం ఎమ్మార్పీఎస్ వైపు చూసే విధంగా పనిచేయాలి

**ముస్తాబాద్ జనవరి 17 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో. ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి నా కానా పోరం లక్ష్మణ్. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఆవునూరి ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఫిబ్రవరి 07న, హైదరాబాద్ లో,ఎస్సీ వర్గీకరణ అమలు కై, వెయ్యి గొం తులు లక్ష డప్పులు మహాప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేయాలి ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు , మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మనమందరం కష్టపడి ఒక్క కుటుంబ సభ్యులాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ చుంచు మల్లయ్య మాదిగ, కో కన్వీనర్లు గా గుండెల దేవరాములు కొమ్ము బాలయ్య, సాకల్లీ రమేష్, మాదిగ,చుంచు బా బు మాదిగ ,కొమ్మట వెంకటయ్య మాదిగ,పెద్ది గారి శ్రీనివాస్ మాదిగ ,పల్లె కనుకయ్య మాదిగ,మిట్టపెల్లి దుర్గయ్య మాదిగ,మూడపెల్లి రాజు మాదిగ,మాడూరి కిషన్ మాదిగ,కొమ్మెట రాజు మాదిగ,కొమ్మెట బాలపోచయ్య మాదిగ,కొల్లూరి శంకర్ మాదిగ,గార్లను ఎన్నుకోవడం జరిగింది,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ,మండల నాయకులు కొల్లూరి అశోక్ మాదిగ, సింగారపు రవి మాదిగ, జిల్లాల దేవయ్య మాదిగ ,మచ్చ సంతోష్ మాదిగ,పాల్గొన్నారు.

### మాలలపై విషం కక్కుతున్న సూడో మేధావులు

మీకు డప్పు వృత్తి అయితే..మాకు గుతుపే మా వృత్తి గుర్తుంచుకో మంద కృష్ణ మాదిగ అని అన్నారు.రాజ్యాంగంనకు కట్టుబడి ఉండని వారు భారతదేశం విడిచిపెట్టి వెళ్లాలని డిమాండ్ చేశారు. కొంత మంది బిసి గాయకులు కూడ వర్గీకరణకు మద్దతు చెప్పడం బావ్యంకాదన్నారు. వారు మాలలపై విషప్రచారం మానుకోవాలని అన్నారు. మనువాదుల కుట్ర గూర్చి చెప్తూనే బీజేపీకి అనుకూల వర్గీకరణకు మద్దతూ చెప్పడం వారి దిగజారుడు తనమే అన్నారు.త్వరలో రోజుకో బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడి చేస్తామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ దళితరత్న దేవి లక్ష్మినర్సయ్య, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్, జాతీయ యువజన కార్యదర్శి మగ్గిడి దీపక్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరె దేవకర్ణ, కారెంగుల శ్రీశైల, రాష్ట్ర మహిళ కార్యదర్శి గంట బబిత, జిల్లా యువజన అధ్యక్షులు ఎరుకల రాజ కిషోర్, కందుల కుమార్, బీమా సుధీర్, తిగుట్ల నవీన్, అరె లక్ష్మి, ఎరుకల లావణ్య, కాసార్ల రాజమ్మ, కత్తెరమల్ల సునీత, గడ్డం మాలతీ, కాసార్ల కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు



**గంభీరావుపేట, జనవరి 17 (జనంసాక్షి):** పీఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స చెయ్యాలని ఇంజక్షన్స్, సెలైన్లు పెట్టరాదని ఒకవేళ పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతావని మండల వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో తాసిల్దార్ భూపతి, ఎస్సై శ్రీకాంత్‌తో కలిసి మండల వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి ప్రైవేట్ క్లినిక్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని నాలుగు ఆర్ఎంపి క్లినిక్‌ను






తనిఖీ చేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత, రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ,క్లినిక్కులు, పాలీక్లినిక్కులు, నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేస్తామని అన్నారు.ఆర్ఎంపీలు, పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదని అన్నారు.

# వరి ధాన్యం దొంగలించిన వ్యక్తులు రిమాండ్

## 40 కింటల్లా ధాన్యం, 40 వేల నగదు, వాహనాలు సీజ్



**గంభీరావుపేట జనవరి 17 (జనంసాక్షి):** వరి ధాన్యం దొంగలించిన కేసులో ముగ్గురు వ్యక్తులు, రిమాండ్ తరలించినట్టు ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో రిమాండ్ కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మండలంలోని, నర్మల, మల్లారెడ్డిపేట, గ్రామాల్లో దాన్యం దొంగలించిన కామారెడ్డి నిజాంబాద్ జిల్లాలకు చెందిన, పరుశరాములు, రాజేశ్వర్, మండల పరిధిలోని దమనపేట గ్రామానికి చెందిన, కర్ర సామి లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు చెప్పారు. వారి వద్ద నుండి 40 కింటల్లా ధాన్యం, 40 వేల నగదు, వీటితోపాటు రెండు వాహనాలు సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. దొంగలను పట్టుకున్న ఎస్సై శ్రీకాంత్ మరియు, పోలీస్ సిబ్బంది, అభినందనలు తెలిపారు. రైతులు మాట్లాడుతూ, పోలీసులు ఎంతో కష్టపడి దొంగలను పట్టుకున్నందుకు, వారికి కృతజ్ఞతలు తెలిపారు.


# జగ్జీవన్‌రాం విగ్రహ ప్రతిష్టకు చర్యలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాణికేశ్వరినగర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రతిష్ఠ కోసం వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠకు ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకొని విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ కుమార్, రవి, గిరిబాబు, కళ్యాణ్, వరదరాజు, నేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 22 వరకు శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 17 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నేటి నుండి ఈనెల 22 వరకు నాద బ్రహ్మ.. లయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 5:45 నిమిషాలకు స్వస్తి పుణ్యాహవాచనము,7.25 నగర సంకీర్తన, 9 గంటలకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో సంగీత, సాంస్కృతిక ,సాహితీ కార్యక్రమాలు ఐదు రోజుల పాటు ఆలయ ఓపెన్ స్లాబ్ లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు వేములవాడ పట్టణ ప్రజలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు.

# కార్మికుల హక్కులు పరిరక్షించడం అందరి బాధ్యత

• జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్ టీయూసీ) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి న్యూ ఇయర్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షించడం, వారి శ్రేయస్సు కోసం కార్యాచరణను తీసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఆమె కార్మికుల సేవలను ప్రశంసిస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఐఎన్ టీయూసీ వంటి సంఘాలు చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక సంఘాల



సమీకరణ ద్వారానే వారి సమస్యలను పరిష్కరించగలమని అభిప్రాయపడ్డారు. తదుపరి కార్యాచరణ పథకాలు, కార్మికుల హక్కుల కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివకుమార్ గారు, వి సత్యనారాయణ, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జయేందర్, గొల్లపల్లి అనిల్, కే శ్రీనివాస్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు మరియు స్థానిక నేతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నంది పురస్కార గ్రహీత నర్సాగౌడ్‌కు సన్మానం



**గంభీరావుపేట, జనవరి 17 (జనంసాక్షి) :** ఇటీవల నంది పురస్కారం అందుకున్న మల్లుగారి నర్సాగౌడ్‌కు శ్రీరామ యూత్, సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రశాంత్, మాడుగుల సంజీవ్, నారాని రాజు, రాజు, మడుగుల మహేష్, నవీన్ శంకర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మూడవ వార్డులో రేషన్ కార్డుల సర్వే



**ఆర్మూర్, జనవరి 17 (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో రేషన్ కార్డుల సర్వేను శుక్రవారం నిర్వహించారు.ప్రజా పాలన లో రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారుల రీ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు. లబ్ధిదారులకు పక్కాగా అమలు జరిగేలా రేషన్ కార్డు సర్వేను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మోత్కురీ లింగ గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట వార్డు ఇంచార్జీ చక్రధర్ పాల్గొన్నారు.

## ఐఎంఐ అధ్యక్షుడికి ఘన సన్మానం



**మల్లాపూర్. జనవరి 17(జనం సాక్షి) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్‌పల్లి అధ్యక్షులు జయ గంగ సాగర్‌కు శుక్రవారం ఆయన హాస్పిటల్‌లో ఘన సన్మానం చేశారు. ఆయన చేసిన సేవలకుగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అన్నివిధాలా వైద్యపరంగా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రుద్ర రాంప్రసాద్ జోగినిపల్లి లింగారెడ్డి, ఈపాద వెంకటాద్రి నవకాంత్ తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి అధికారులకు సన్మానం



**మల్లాపూర్, జనవరి17 (జనంసాక్షి) :** మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామానికి చెందిన సుద్దు అమృత సురేందర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మెట్టుపల్లి ఆర్డిఓశ్రీనివాస్, తాసిల్దార్ వీరసింగ్‌ను, మండల అభివృద్ధి అధికారి శశికుమార్ రెడ్డిని, సబ్ ఇన్‌స్పెక్టర్ కొస రాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు.

## పసుపు బోర్డు చైర్మన్‌ను సన్మానించిన మేడపాటి ప్రకాష్ రెడ్డి



**బోధన్, జనవరి 17 ( జనంసాక్షి ) :** నిజామాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమితులైన బిజేపి రాష్ట కార్యదర్శి పల్లె గంగారెడ్డిని శుక్రవారం బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఘనంగా సన్మానించారు. మేడపాటి ప్రకాష్ రెడ్డి వెంట జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బిజేపి పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, బిజేపి నాయకులు ప్రతాప్ గుప్తా, సంగ్రామ్ పటేల్, ధర్మన్న, ప్రధాన కార్యదర్శులు వాసు, అరవింద్, సాయినాథ్, గుంత గంగాధర్, ఫన్నీ, తదితరులు ఉన్నారు.

## డబుల్ రోడ్డు సాధన కొరకు పాదయాత్ర




**గంభీరావుపేట జనవరి 17 (జనం సాక్షి):** శుక్రవారం రోజు డబుల్ రోడ్డు సాధనకై మహా పాదయాత్ర నిర్వహించారు. కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి రాజుపేట బార్డర్ వరకు 4 కి.మీ డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కొత్తపల్లి నుండి గంభీరవుపేట మండల ఎమ్మార్వోకు, ఆఫీసు వరకు మహా పాదయాత్ర నిర్వహించడం జరిగింది. తర్వాత ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌటే గణేష్ బీజేపీ నాయకులు శ్రవణ్ యాదవ్ పర్శ గౌడ్ అల్లె సత్యం అన్వేష్ దినేష్ నవీన్ మన్మోహన్ భాను కదారీ మహేష్ రాజు ప్రవీణ్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, దేవేందర్ గౌడ్ కొత్తపల్లి రాజుపేట గ్రామ ప్రజలు యువకులు పాల్గొనడం జరిగింది.

# డైరీ ఆవిష్కరణకు కలెక్టర్‌కు ఆహ్వానం



**కరీంనగర్ బ్యూరో, జనవరి 17 (జనంసాక్షి) :** శుక్రవారం రోజు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ని మర్యాదపూర్వకంగా టి ఎన్జీఓ సంఘ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రోజున సాయంత్రం 4 గంటలకు టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో లో జరిగే ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంతో పాటు ఆరోజు జరిగే టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రఫుల్ దేశాయి , అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మహేశ్వర్, మున్సిపల్ కార్పొరేషన్ చాహత్ బాజ పాయి లను కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎంఏ ముజీబ్ హుస్సేని, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. నాయకులు, ఉద్యోగులందరూ స్టాండింగ్ కౌన్సిల్ మీటింగ్ కు డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోల కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు హర్మీంధర్ సింగ్, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, జిల్లా నాయకులు మల్క రాజేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఎడపల్లి, జనవరి 17 (జనంసాక్షి) :** ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన కేసరి రమణ గౌడ్ కు శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద 60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు బిల్లా రామ్మోహన్, మహిపాల్ రెడ్డి, ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్, డిప్యూటీ తహశీల్దార్ అనుష, హౌసింగ్ అధికారులు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, సహకార సంఘం చైర్మన్ లు పోల మల్కారెడ్డి, కరటూరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు జనగం మోహన్ రెడ్డి, పాల్ద భాస్కర్ రెడ్డి, మాణిక్ ఎల్లయ్య యాదవ్, శంకర్ నాయుడు, హబీబ్, ఫరాన్, మచ్కూర్ గంగాధర్, కటకం సాయిలు, ఆనంద్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బోధన్‌కు చేరుకున్న వేయి గొంతుకలు.. లక్ష డప్పులు.. రథయాత్ర



**బోధన్, జనవరి 17 ( జనంసాక్షి ) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ..వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పుల రథయాత్ర కొనసాగుతుందని ఈ రథయాత్ర ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 58 మండలాలు తిరిగి మాదిగలను, సమాజాన్ని చైతన్యం చేస్తుందని జిల్లా ఇన్చార్జి, కళా మండలి రాష్ట్ర కోఆర్డినేటర్ మచ్చ దేవేందర్ స్పష్టం చేశారు. గురువారం బోధన్ కు చేరుకున్న రథయాత్రలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధించుకోవటానికి ఫిబ్రవరి 7వ తేదీన హైదారాబాద్ లో జరిగే వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 23న నిజామాబాద్ జిల్లా కేంద్రంగా నిర్వహించు ఉమ్మడి జిల్లాల సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అందువల్ల అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళామండలి జిల్లా అధ్యక్షులు నల్ల మహేందర్ మాదిగ, డప్పు కళాకారులు మండలి అధ్యక్షుడు డప్పు సంతోష్ మాదిగ, రాంపూర్ సాయి మాదిగ, నవీన్ మాదిగ, డోల నర్సింగ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు గోనెవర్ మారుతి మాదిగ, రొడ్డ ప్రవీణ్ మాదిగ , బోధన్ పట్టణ అధ్యక్షుడు తాడెం అబ్బయ్య మాదిగ, మాదిగ మహిళా సంఘం జాతీయ నాయకురాలు యమునా మాదిగ, ఉద్యోగస్తుల సంఘం నాయకులు అద్దంకి లింగయ్య మాదిగ, ఎమ్మార్పీ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధమాల చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పోచారం మాదిగ, ఎంఎస్పి నాయకులు జాదవ్ ఫకీరా నాయక్, భూరే పరశురామ్ మాదిగ, పరబకొల్ల వినోద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వారి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య




**మంథని(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 2 జనరల్ మేనేజర్ బి వెంకటయ్య కోరారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా వకిల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన గ్రామ ప్రజలకు ఈనెల తేది:-18 శనివారం రోజున ఉ. 9 గం.ల నుండి పెంచికల్ పేట్ కమ్యూనిటీ హాల్ నందు ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు జూట్ బ్యాగుల శిక్షణను కూడా ప్రారంభించడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం పర్సనల్ అండ్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# సాగు యోగ్యంగా లేని భూములను గుర్తించాలి

## సర్వేలపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ



**గాంధారి (జనంసాక్షి) :** సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సదాశివ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో కొద్ది సేపు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే లపై చర్చించారు. 100 శాతం సర్వే చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 955 లోని 19 గుంటల ఐదుగురు రైతులకు సంబంధించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల మధ్యలో ఉన్న భూమి గతంలో గాని ప్రస్తుతం గాని సాగుకు యోగ్యంగా లేని భూమికి గతంలో రైతు భరోసా మంజూరు చేశారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయానికి యోగ్యం గా లేదని అధికారులు ధ్రువపరిచారు. ప్రజా పాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబం యొక్క వివరాలను సర్వే చేసిన తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వే పక్కాగా నిర్వహించాలని, అర్హత కలిగిన కుటుంబాలకు లబ్ధి కలిగేలా సర్వే చేపట్టాలని తెలిపారు. సదాశివ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేసారు. ఆసుపత్రిలో వచ్చే రోగు లకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్య చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఔషదాలు ర్యాక్ లో ఏర్పాటుచేయాలని తెలి పారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని అడిగారు. ఆసుపత్రిలోని వాక్సినేషన్, స్టోర్ రూం, లేబర్ రూం, వార్డు, లను కలెక్టర్ పరిశీ లించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీ లించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీఓ సంతోష్, మెడికల్ ఆఫీసర్ ఆస్మా అఫ్షీమ్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత అవగాహన ఫ్లెక్సీ ఏర్పాటు



**వేములవాడ గ్రామీణం, జనవరి 17 (జనంసాక్షి) :** వేముల గ్రామీణ మండలంలోని హనుమాజీపేట, వట్టెంల, మర్రిపల్లి ప్రధాన కూడళ్ళ వద్ద శుక్రవారం గ్రామీణ ఎస్సై మారుతి ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ భద్రంగా ఇల్లు చేరుకోవాలని పేర్కొన్నారు. పరిమితికి మించిన వేగం పనికిరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ గ్రామీణ ఎంపీడీవో శ్రీనివాస్, కానిస్టేబుల్ రాజశేఖర్, వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా రాంకుమార్



**పెద్దపల్లి,జనవరి 17(జనంసాక్షి) :** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా మన్నె రాంకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ శుక్రవారం నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాంకుమార్ మాట్లాడుతూ పేద, బలహీన, అగ్రవర్ణ కుల పేదలకు నిస్వార్థ సేవలందిస్తానన్నారు. మానవహక్కుల ఉల్లంఘణ లేని సమాజం కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అన్యాయం చేసేవారెవరైనా సరే వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ నందం నర్సింహులు, అడిషనల్ జనరల్ సెక్రటరీ మాదాసు చారేంద్ర, జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మడిపల్లి గ్రామంలో సాగుకు యోగ్యమైన పంట భూముల పరిశీలన



**జమ్మికుంట, జనవరి 17 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం లోని మడిపల్లి గ్రామంలో జరుగుతున్న సాగుకు యోగ్యమైన పంట భూముల పరిశీలనని జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగ ఇల్లు, కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే అవుట్, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్ కు ఉపయోగించే భూములు, ప్రభుత్వం సేకరించిన అన్నీ రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలు, చెరువుల్లోని భూములను వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించి గ్రామసభల్లో ప్రదర్శించాలని వారు కొరారు. అనంతరం జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలోని మడిపల్లి, బిజిగిర్షరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో 4 టీమ్లు తో సర్వే జరుగుతున్నదని అన్నారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించిన సాగు యోగ్యంకాని భూములను 21 వ తేదీ నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానించనున్నట్టు తెలిపారు. తదుపరి జమ్మికుంట వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ శనివారం రోజున జరిగే క్షేత్ర స్థాయి పరిశీలనలో జమ్మికుంట, వావిలాల, మడిపల్లి, బిజిగిరీషరీఫ్, తనుగుల గ్రామాలలో కొనసాగుతోందని తేలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, గ్రామం లోని రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్



**పెద్ద కొడప్గల్ జనవరి 17 (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతు భరోసా సర్వేను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూములను గుర్తించాలని, ఎలాంటి పొరపాట్లు దొర్లకుండ జాగ్రత్తలు వహించాలని, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, తహసిల్దార్ దశరథ్, వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, ఏఈఓ రూప, తదితరులు ఉన్నారు.

## రేషన్ కార్డ్ సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ



**పెద్ద కొడప్గల్ జనవరి 17 (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని విఠల్ వాడి తాండ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రేషన్ కార్డు సర్వేను ఇన్చార్జి ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి పరిశీలించారు. పంచా యతీ కార్యదర్శికి ఆదాయ ధ్రువీకరణ పత్రం, భూమి వివరాలు సేకరించవలసిందిగా తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఉన్నారు.

## మాలమహానాడు యూత్ అధ్యక్షులుగా నవీన్ నియామకం



**రామగుండం, జనంసాక్షి :** మాలమహానాడు అంతర్గాం మండల యూత్ అధ్యక్షులుగా తీగుట్ల నవీన్ ను నియమిస్తూ. ఆ సంఘం నాయకులు శుక్రవారం నియామక పత్రం అందజేశారు. నవీన్ మాట్లాడుతూ దళితవర్గ పోరాటాలలో ముందుంటూ మాల సామాజిక వర్గం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకానికి కృషిచేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుదీర్, రాష్ట్ర కార్యదర్శి అరె దేవకరుణ, జిల్లా అధ్యక్షులు దేవి లక్ష్మీనర్సయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాల్వంచ నూతన ఎంఈఓను సన్మానించిన ముస్తాబాద్ మండల నాయకులు



**ముస్తాబాద్ జనవరి 17 (జనం సాక్షి) :** ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామానికి చెందిన రామ్మోహన్ రావు మండలంలో ఎంతోమందిని విద్యావంతులను చేసి కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ డైరెక్టర్ జేల్లవెంకటస్వామి, ఏనుగు వేణు, చెవుల్ల మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్ల రాంరెడ్డి, జేల్ల నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు




**పెద్దపల్లి,జనవరి 17(జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 1వ తారీఖు నుండి 31 వ తారీకు వరకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నామని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ తెలిపారు. తెలిపారు. అందులో భాగంగా శుక్రవారంపెద్దపల్లి బస్టాండ్ వద్ద డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ట్రాఫిక్ ఏ. సి. పి జి.నరసింహులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే అనర్థాలను వివరించారు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు వాహనం వెంట ఉంచుకోవాలని సూచించారు. హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోవాలని కోరారు.ప్రమాద రహిత పెద్దపల్లి గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు. పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ డ్రైవర్‌లు, వ్యాన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## 42 పడకల ఆసుపత్రిని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జనవరి 17 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని, వీటి పనులను జనవరి చివరి వారం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం మొదలగు వాటిపై ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశం లోనూ ఎక్కడ రాజీ పడవద్దు అని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ డా. శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ వేణు



**సుల్తానాబాద్,జనవరి 17(జనంసాక్షి) :** మండలంలోని గర్రెపల్లి,నరసయ్య పల్లి గ్రామాలలో జరుగుతున్న ఆహార భద్రత కార్డులు సాగుకు యోగ్యంగా లేని భూముల సర్వే ను శుక్రవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారు ఎవరు కూడా తప్పిపోకూడదని అలాగే అనర్హులు ఎవరు లబ్ధి పొందకూడదని సర్వే పారదర్శకంగా జరగాలని సూచించారు. అంతేకాకుండా,గ్రామసభ రోజు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల పేర్లు గ్రామపంచాయతీలలో ప్రదర్శించాలని ,అర్హులైన అనర్హులైన వారి పేర్లు చదివి వినిపించాలని అనర్హతగల కారణాలు కూడా చదివి వినిపించాలని, గ్రామ సభకు ఎక్కువ మంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ దివ్యదర్శన్ రావు,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎరుకల హక్కుల సాధనకు ఐక్యతతో ముందుకు సాగాలి



**పెద్దపల్లి,జనవరి 17(జనంసాక్షి) :** ఏకలవ్య ఉద్యమ స్ఫూర్తి, నాంచారమ్మ ఆశీస్సులతో ఎరుకల హక్కుల కోసం ఐక్యతతో హక్కుల సాధన కు ఎరుకలు ముందుకు రావాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం ఎరుకల ప్రజా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవల్లి తిరుపతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నివసిస్తున్న ఎరుకల ప్రజలు దాదాపు 90 శాతం పందులపై జీవనోపాధి చేసుకుంటూ జీవిస్తున్నారని, ప్రభుత్వం వారిని గుర్తించి పందులు పెంచుకునే ప్రతి కుటుంబానికి 5 గంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఏకలవ్య కమిటీ హాల్ కోసం ఐదు గంటల స్థలం కేటాయించాలని, జిల్లా కేంద్రంలో 10 గుంటల స్థలం కేటాయించాలని కోరారు. ఎరుకల నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి ఏర్పాటు చేసి, జిల్లాలో తెల్ల పందుల పెంపకం కోసం ప్రభుత్వమే శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇప్పించాలన్నారు. బ్యాంకుల తో సంబంధం లేకుండా 10 లక్షల రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలలో ఎరుకల ప్రజలకు చెందిన పందులు చంపివేయబడ్డ కుటుంబాలను అదుకొని వారికి అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏకలవ్య ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసినట్లయితే ఎరుకల విద్యార్థి-విద్యార్థులకు ఉన్నత విద్యకు ఉపయోగపడుతుందన్నారు. ప్రత్యేకంగా ఏకలవ్య సంస్కృతి తెలిసే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి ఎరుకల మహిళా సంఘాలకు పది లక్షలు వడ్డీ లేని ఋణం, మున్సిపల్ కేంద్రంలో నిర్మించి ఉన్న షెటర్లలో పంది మాంసం అమ్ముకోవడం కోసం షెటర్లు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం కోసం స్థలం కేటాయించాలన్నారు. ఎరుకల ప్రజా సమితి బలోపేతంలో భాగంగా త్వరలో పెద్ద ఎత్తున జిల్లా సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలో కళాశాలలో దాదాపు 100 మంది ఎరుకల విద్యార్థి-విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎరుకల మహిళలు స్వయంకృషిగా ఎదగాలంటే కుట్టు శిక్షణ కేంద్రాలు బ్యాంగిల్ షాపు సారీ సెంటర్ల కోసం 100% సబ్సిడీతో ఎరుకల మహిళలకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానపాటి శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవెల్లి తిరుపతి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దాసరి కిష్టయ్య జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అలెపు సది పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, అల్లెపు ఆంజనేయులు కుర్ర ఆకాష్ సార్ల రాజయ్య పెద్దపెల్లి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో అర్హుల ఎంపికకు సర్వే పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జనవరి 17(జనంసాక్షి) :** ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితా ఎంపికకు చేపట్టిన సర్వే పనులు రెండు రోజులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లిలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ సర్వే పెద్దపల్లి పట్టణంలో 2 రోజులలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వార్డు సమావేశాలు నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ స్వప్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**పెద్దపల్లి,జనవరి 17(జనంసాక్షి) :** జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య, తపస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయంచేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలతో అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. మొదట అరుణశ్రీ కలిసిన సంఘ సభ్యులు కులదైవం మార్కండేయ ప్రతిమను జ్ఞాపికగా అందించి సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, నమస్కరించి టిపియుయస్ క్యాలెండరును ఆవీష్కరణ చేసారు. జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, సలహాదారులు డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందారపు నరేష్ లతో పాటు ప్రాథమిక సభ్యులు ఎనగందుల రాజప్రసాద్, చింతకింది రమేష్, స్వరూప రాణి, పల్లెర్ల కుమారస్వామి, ఆడెపు శ్రీనివాస్, ఒడ్నాల రజిత, బొమ్మ మమత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బిరుదు కాంస్య విగ్రహానికి భూమిపూజ

**పట్టణ నడిబొడ్డులో విగ్రహం ఏర్పాటు**





**సుల్తానాబాద్,జనవరి 17(జనంసాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన సుల్తానాబాద్ పట్టణానికి చెందినమాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని సుల్తానాబాద్ పట్టణ మున్సిపల్ కార్యాలయం ముందు నడి బొడ్డులో ఏర్పాటు చేసేందుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు ముమ్మర చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలో బీసీ నేతగా సుల్తానాబాద్ పట్టణం నుంచి ఎదిగి సమితి సమితి ప్రెసిడెంట్గా రాజకీయ ప్రస్థానం స్థాపించి అంచెలంచెలుగా ఎదుగుతూ 1994-99 వరకు తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రస్తుత శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు గెలుపు కోసం నిర్విరామ కృషిచేసి ఆయన గెలుపు లో భాగస్వాము లయ్యారు. అనంతరం వయసు రిత్యా ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ప్రస్తుతం మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు బిరుదు రాజమల్లు విగ్రహాన్ని నెలకొల్పేందుకు ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొ రువ తీసుకుని కాంస్యవిగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు. విగ్రహ ఏర్పాట్లు లో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నేతలు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. జనవరి 24న రాజమల్లు సంవత్సరికంనిర్వహిస్తున్న సందర్భంగావిగ్రహాన్ని ప్రారంభించేందుకు మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, స్థానిక ఎమ్మెల్యే విజయ రామారావు తోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులతో పాటు రాజమల్లు అభిమానులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న రాజమల్లు అభిమానులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాష్ రావు, ముస్త్యాల రవీందర్ తో పాటు సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు తొర్రికొండ ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం సభలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**హుజురాబాద్, జనవరి 17 ( జనం సాక్షి) :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు, నిబంధనలకు విరుద్ధమైన అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నామని.. చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. మనకు ఆరోగ్యం కంటే ఏది ఎక్కువ కాదని.. తమతో పాటు కుటుంబసభ్యుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని మహిళలకు సూచించారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు కీలకమని.. ఈ సమయంలో తీసుకున్న పౌష్టికాహారంతో పుట్టిన చిన్నారుల్లో సరైన మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందన్నారు. గర్భిణీ విధిగా నాలుగు ఏఎంసీ చెకప్ లు, ఐదు నెలలు దాటిన తర్వాత టిఫా స్కాన్ చేయించుకోవాలన్నారు. చెల్పూర్ సెక్టార్ పరిధిలో కొంత మంది చిన్నారులు పోషకాహార లోపంతో ఉన్నారని, వారి ఎత్తు, బరువు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ఆహారం ఇళ్లకు తీసుకెళ్లకుండా అక్కడే తినాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.పిల్లలకు షుగర్ ఉన్న ప్రాసెస్డ్ ఫుడ్ పెట్టి.. వారిని బలహీనంగా మార్చవద్దని అన్నారు. శుక్రవారం సభకు మహిళలు వస్తే అన్ని విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. ఆరోగ్య మహిళ కింద రూ. 40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ఆరు నెలలకోసారి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేసుకోవాలని సూచించారు.

క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చున్నారు. జిల్లా సంక్షేమ అధికారి సబిత మాట్లాడుతూ ఇంద్రధనస్సులో ఏడు రంగుల మాదిరి మన ప్లేట్లో ఏడు రకాల ఆహార పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోషకాహార పదార్థాలు ప్రదర్శించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కలెక్టర్, డీడబ్ల్యూఓ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీఎంహెచ్ఓ వెంకటరమణ, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళులు అర్పించిన ఆర్డివో గంగయ్య



**సుల్తానాబాద్,జనవరి 17 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఎరబెల్లి రంగారావు శుక్రవారం మృతి చెందాగా పెద్దపల్లి ఆర్డివో గంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వ లంచానంగా వారి పార్థీవ దేహానికి జాతీయ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, స్వాతంత్ర్య సరయోధుల వారసుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, ఉపాధ్యక్షులు కుర్మ రమేష్ బాబు , మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్‌తో యువకుడికి గాయాలు





**సుల్తానాబాద్,జనవరి 17 (జనంసాక్షి) :** మండలంలోని కాట్నపల్లి శివారు లోగల రుద్ర బ్రిక్స్‌లో పనిచేసే కార్మికుడు కోట రాజకుమార్ పనిచేస్తూ వెనుక వైపు గల స్థలంలో బాత్రూమ్ కు వెళ్ళగా, అటువైపు ఉన్నటువంటి రైస్ మిల్లుకు వెళ్లే కరెంటు వైర్లు కిందికి ఉండడంతో ఒకేసారి కోట రాజకుమార్ కరెంట్ షాక్ కు గురై క్రింద పడిపోయి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం తెలుసుకొని కుటుంబ సభ్యులుకరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కోట రాజ్ కుమార్ కు కరెంట్ షాక్ కొట్టడంతో కుడి భుజంతోపాటు, తలకు వీపుకు బలమైన గాయాలయ్యాయి.

# కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో ఆస్తి నష్టం

**దాదాపు రెండు లక్షల వరకు ఉంటుందని బాధితుల ఆవేదన**



**సుల్తానాబాద్,జనవరి 17 (జనంసాక్షి) :** మండలంలోని కనుకుల అనుబంద గ్రామం అయిన మారుతి నగర్ లో గూడ ఉలియమ్మ, ఓదెలుకు చెందిన ఇంటిలో షార్ట్ సర్క్యూట్తో, ఫ్రిడ్జ్ పేలడంతో ఇంట్లో ఉన్నటువంటి టీవీ, ఫ్యాన్లు, 8 క్వింటాళ్ల బియ్యంతో పాటు ఇతరత్రా సామాగ్రి కాలిపోవడంతో దాదాపు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడం తో వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కర్రే కుమార్ తో పాటు పలువురు విజ్ఞప్తి చేశారు.

# టీడిఎస్ఏ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ పరీక్షలు




**సుల్తానాబాద్,జనవరి 17(జనంసాక్షి) :** తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ టీడిఎస్ఏ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ కూరగాయల మార్కెట్ లో శుక్రవారం ఉచిత దంత పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేపట్టారు.అనంతరం వైద్యులు మాట్లాడుతూ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లో గవర్నమెంట్ హాస్పిటల్ , సుల్తానాబాద్ లో శ్రీ మహాలక్ష్మి డెంటల్ క్లినిక్ లో దంతా వైద్యం సులభం అయ్యే విధంగా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడిస్ఏ అద్యక్షులు బాలుసాని మణిదిప్, సభ్యులు తుమ్మ రాజ్ కుమార్, రాజీవ్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు దేశెట్టి రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్, సభ్యులు గరిగే విశ్వనాథం, అమ్ముల మంజుల, తిరుమల, బుక్క లక్ష్మణ్, జరిగే శ్రీధర్, అరవింద్, గోపాల్, తిరుపతి, లతోపాటు పలువురు పాల్గొన్నారు.